The First Telugu Bi-weekly in Andhra Desa The only Telugu Newspaper for H. E. H The Nizam's Dominions.

గోలకొండ పత్రిక

ట్రూపుబజారు, హైదరాబాదు, (దక్కన్.)

ప్రతి సోమ, గురువారములు ప్రకటింపబడును

సం॥చందారూ ౬-౦-౦
అర్థ ,, ,, ౩-౦-౦
విడి ప్రతిక ౦-౧-౦

GOLKONDA PATRIKA

HYDERABAD, Dn. MONDAY 19-11-1934

103489

ప్రాతపత్రికకు వెల ప్రత్యేకము

సంపుటము ౯ } శా.శ.౧౮౫౬ శ్రీభావనామసం॥ కార్తీక శు॥౧౩ సోమవారము ౧౯-౧౧-౧౯౩౪ ఫ. { సంచిక ౫౨

జిల్లాలవార్తలు

గంభీరావుపేట

పారిశుద్ధ్యము

[విలేఖరి]

ఈగ్రామము సిరిసిల్లాతాలూకాలో మిగులపెద్దది. ఇక్కడి గృహసంఖ్య సుమారు ౧౬౦౦ వరకుండును. ఇంచుమించుగా పదునారు సంవత్సరములక్రిందట పట్వారివారిచే గ్రామమున నిర్మింపబడిన సడకులింతవరకు బాగుకాక యుండ వాటిని నిన్న నేడు పునరుద్ధారణ చేయించిరి. కాని, పారిశుద్ధ్యము మాటయే లేదు. గ్రామమునందు అక్కడక్కడ పెంటలు యేర్పడి, మలినపదార్థములు పోయుటకు వీలులేకున్నది. ఇక్కడి నొక యునాని వైద్యశాల యైనను లేదు. ఇక్కడి స్థానిక వైద్యుడగు శ్రీమాన్ వెంకటనర్సయ్యగారు పట్వారివారినుండి వైద్యశాల యేర్పరచుటకు గాను ఎంతయో ప్రయత్నము చేయుచున్నారు. కాని, ఇంతవరకు పట్వారివారు దీనియందు శ్రద్ధ వహించినట్లు తెలియుటలేదు. సుమారు ౧౬౦౦ గృహసంఖ్యయుండి, ౯౦౦౦ లోకల్ ఫండు వసూలగుచుండునట్టి యీగ్రామమున పారిశుద్ధ్యము, యునానివైద్యశాలయుండుట అత్యవసరము.

దీపావళి

యీగ్రామములో అశ్వయుజ బ౩౦ మంగళవారము రాత్రి గంటలకు విజయలక్ష్మీపూజలు ఆనందముగా జరిగి గ్రామజనుల సౌకర్యము కొరకై గోలకొండపత్రిక తెప్పించుటకు నిశ్చయించినవారి పేర్లు

కటుకం వృత్యుంజయశాస్త్రి, కొనకంది నర్సయ్యగుప్త, కొనకంది రాజయ్యగుప్త, బచ్చునారాయణగుప్త, మంకాల బక్కయ్యగుప్త, మానింద్ర నారాయణగుప్త, దయిత రాజయ్యగుప్త, బచ్చురామారావుగుప్త, మాడనారాయణగుప్త, గరిపల్లి లక్ష్మయ్యగుప్త, మంచాలలగయ్యగుప్త, పందిరి విశ్వనాథం గుప్త మండలరావుదాను

గుల్బర్గా జైలునుండి పరారి

గుల్బర్గాజైలులో దావ్లదు అనునతడు ౧౫ యేండ్లకఠిన శిక్ష విధింపబడి అనుభవించుచుండెను. అతడు చెర మరియు ౯ దినములక్రిందట జైలునుండి తప్పించుకొనిపోవుటకు సాహసించెను. విచారించగా రాత్రిపూట అతడు ఒక పాయిఖానాలో ప్రవేశించి యినుపకమ్మిలు విరుగగొట్టి తప్పించుకొని పారిపోయెను. జైలుమంత్రజంగారి యుత్తర్వుపై పోలీసువారు అతనికై వెదకి ౨౨ దినముల తేది ౧౦ రోజున వెంబడి నాడు పట్టుకొనగల్గిరి. పారిపోవుటకు కారణము వ్రాసినపుడు అతడు తనకు కడుప్రసంగము అన్నము లేదని చెప్పెను. తనను పట్టుకొనుటకు వచ్చిన అయిదుగురితో అనుగుణోపోలీసువారు జాలుముకుతగినవిధముగా తనకు యుండదని యు తనను హైదరాబాదు సెంట్రలుజెయిలుకు వెంటనే పంపవలసినదని యు, లేనిచో తనవలన చాలనుండి కష్టము కలుగునని యు అతడు చెప్పుచున్నాడట.

వనపర్తి

(విలేఖరి)

౧౫-౧౨-౪౪,

ఈయూరిలో స్కూలువిద్యార్థులు కొందరు చాలాకాలమునుండి దేశభాషాభివృద్ధి చేయుటకును చక్కగా వ్రాయుటకును నేర్పు కలిగించుకొనుటకొరకై ఒక చిన్న సమాజమును యేర్పరచుకొనియుండిరి. వారము నకొకసారి కూటము గుమికూడి వ్యాసపఠనము లైనచర్చలు, వాగ్వాదములు మున్నగువానితో వాఙ్మయసేవ జేయుచుండిరి. మొన్న దీపావళి సెలవులలో ఇతరదేశములకు వెళ్ళియున్న కొందరు మహాశాస్త్రవ్యాయగుకొందరు కాలేజి విద్యార్థులు ఆసమాజమును జూచి పాటుపడుచున్నగువారు వైసమాజోద్యమమునకు సహాయము చేసి దానిలో వారి యుపన్యాసములతోడుగా, శంకర్ రాం బోర్డింగ్ రూం, లో సమావేశమై పేరనొకచిన్నగ్రంథాలయమును ప్రారంభించిరి. ఇప్పుడు గ్రంథాలయమునందు కొన్ని తెలుగుపత్రికలు, వందలకొలది పుస్తకములు కలవు.

భారతి, వినోదిని, ఆంధ్రమున్నగు కొన్ని పత్రికలును వచ్చుచున్నవి. దీనియభివృద్ధికై కొందరు చందా దారులుగూడ చేర్పబడి యున్నారు. చందాసుమారు నెలకొకరూపాయ చొప్పున వసూలై పై పత్రికలు మున్నగు వానికొరకు వినియోగింపబడుచున్నది. ఈ యూరిజనులకొక గ్రంథాలయము మొదటిసారి కావున వారికెంతయో యాదరణీయముగా నున్నది. దీనికి ప్రభుత్వము వారి నిరోధము లేదు గాని సంభవించవచ్చునేమో యని కొందరికి అనుమానము గా నున్నది. కనుక ఈయూరి విద్యాధికులు దీని భారము వహించి ప్రోత్సహింపవలయునని కోరుచున్నారు.

జాతర

ఇప్పటికి రెండు మైళ్ల దూరమునందున్న రాజానగరమను చిన్నగ్రామమునకు ౧౫ రోజులకు జాతర జరుగుచుండును. ఆయూరిచుట్టుపక్కల వందలకొలది బండ్లు కోటలలో వచ్చి విక్రయించుచుండెదరు. కొలను ఎలికోలను. కొత్తగా వ్యాపారస్థులకుగాని ఇతర ప్రజలకు గాని చాలాయిబ్బంది. అనారోగ్యము కలగకుండ ఆరోగ్యశాఖ ధికారులు చాలా శ్రద్ధ వహించవలసియున్నది. జాతర సందర్భముగా పశువులు కొంత దూరమునకు తీసుకొనిపోయి చెరువున కడిగి మొదలుకొని రాణీ బాహుబలిని విడిపింపవలెనని సంస్థానాస్పత్రులు వనపర్తియందే కలవు. స్థానము వారు యేర్పరచుదురేమో యని ఆయూరివారు కోరుచున్నారు.

ఈ నేటిధరలు

బియ్యము	పల్లా ౧ కి	౧౬-౭-౦
జొన్నలు	,, ,,	౬-౦-౦
రాగులు	,, ,,	౭-౮-౦
కందిపప్పు	,, ,,	౨౩-౦-౦
పెసరపప్పు	,, ,,	౨౦-౦-౦
గోధుమలు	,, ,,	౧౭-౦-౦
నెయ్యి	మణుయు ౧ కి	౧౩-౦-౦
ఆముదము	,, ,,	౨-౫-౦
గ్యాసునూనె	డబ్బా ౧ కి	౩-౧౨-౦
బుడ్డనూనె	మణుము ౧ కి	౨-౧౫-౦
ఉప్పు	పె. ౮౦ కి	౯-౭-౦
బెల్లము	మణుము ౧ కి	౨-౧౮-౦
చక్కెర (రవ్వ)	,, ,,	౮-౮-౦
చక్కెర (బూర)	,, ,,	౮-౧౨-౦
పసుపు	,, ,,	౨-౦-౦
ధనియాలు	,, ,,	౨-౮-౦

బొందుగుల రైతుల దరఖాస్తు

బొందుగులయను గ్రామము ఆలేరు స్టేషనుకు సుమారు తొమ్మిది మైళ్ల దూరమునందుండును. ఈగ్రామము నవాబు తురాబుయార్జంగు గారి జాగీరులో చేరినది. ఇక్కడి పట్వారీ శిస్తులిప్పుడిప్పుడే చెల్లించుటకు చాల నిర్బంధపెట్టుచున్నారని యు, మాఫీలు గతసంవత్సరము మా సాయకుఖరీఫులో ఆణా యిచ్చినట్లును, అదిలో గూడ రెండణాలేయిచ్చినట్లును ఫసలీ ౧౩౪౧, ౧౩౪౨ ఫ బాకీ మాఫీలు యివ్వలేదనియు యీ సంవత్సరమైన మాఫీయిమ్మనది నొసంగి శిస్తుయు చేయవలయుననియు, సీసముయొక్క రెండు మాసములవరకు కనూలు నేయక ఆప్రదలచేసి తమ్ము తప్పక రక్షించవలయునని బల్దాకుబద్ది దరఖాస్తుపెట్టుకున్నట్లు తెలియుచున్నది.

తెలుగులో నేర్పగల పంతులు కావలెను

విద్యాశాఖాధ్యక్షునికి గ్రామస్థుల మొఱ

మహబూబాబాదు, ౩౦-౧-౧౩౪౮

మాగ్రామము ఆసుమారు తాలూకా నిజామాబాదు జిల్లాలో చేరినది. గృహసంఖ్య ౨౦౦; జనసంఖ్య ౧౫౦౦ గ్రామస్థుల మాతృభాష తెలుగు నూటికి తొంబదిమందిజనులు కృషికులు. ఇక్కడ సన్ ౧౩౨౨ ఫసలీ నుండి ఒకయింగ్లీషు పాఠశాల స్థాపింపబడెను. దీనిలో చదువుకొను బాలురసంఖ్య ౩౦. అప్పటినుండి సన్ ౧౩౪౧ సా వరకు ఒక అయ్యవారు ఉపాధ్యాయులు చదువు మామాతృభాషలో చెప్పుచుండిరి. కాని సర్కారు విద్యాశాఖాధిపతులకు వారు చెప్పే చదువు వొప్పినదయి గాక ఉపాధ్యాయుల వారిని యువాతిమియా గారు బదిలీ తరువు వేసి వీరిబదులు ఒక మహమ్మదీయ ఉపాధ్యాయుని యేర్పాటుచేసిరి. ఇప్పటి ఉపాధ్యాయునికి మా యుమ్మ ప్రసూతిభాష ఆయినను రాదు. దీనివలన మాగ్రామస్థులందరము విద్యాశాఖ సుపరింటెండెంటుగారి సన్నిధికి ఒక చిన్నపత్రము పంపి, తెలుగు మామాతృభాషచెప్పదగిన పంతులుగారిని తోలించమని వేడుకొంటిమి. దరఖాస్తు ఇచ్చిన నెలదినములకు మొహాతమియా గారు తమవాజంపారిగారినివిచారణనిమిత్తము పంపిరి. వారు వచ్చి తమవిచారణలో గ్రామవాసులవిన్నపము నాదరించి యిప్పటిఉపాధ్యాయుని కాంతిపరము మార్చి క్రొత్త ఉపాధ్యాయులను తోలించవలసినదని నివేదించిరి.

ఇంతవరకు సంవత్సరము దాటిపోయినను గ్రామములందరయు బాలురు మునుపటివలెనే ఉపాధ్యాయుని చదువు చెప్పించుకొనుటకు వారితో చేయుచున్నారు. కొందరు సెలవులైనది పిల్లలు బడికి పోవుట మానిరి. కావున ఈగ్రామములోని పాఠశాలకు తెలుగు తెలిసినవారిని పంతులుగా తోలించవలెను.

ఇట్లు ఒకమహబూబాబాదువాసి

పంటలన్నియు నష్టము

(విలేఖరి)

జిల్లా కీసరగరంలోని, సుల్తానాబాదు తాలూకాలో సంకిపల్లి అనే గ్రామముకలదు. యిప్పటికి జమిందారుయున్నది. చుట్టుగ్రామములపాయకారి పట్వారన్నది. పేరుకు గ్రామము కాని జిరాయితు చేసేరయితులు మగ్గుచున్నారు. ఈగ్రామము పట్వారికి ౧౨౦ రూకలు భూమిపట్టాపుండెను కాని జిరాయితు ముచేర్త యించబడినది.

౫౫ సంవత్సరములనుండి పంటలు ఫలితములులేక లీదరయితులు సర్కారికము చెల్లించిరి. లేక తమతమ వారల సొమ్ములమ్మి కయించి రకము చెల్లించిరి. కాని జరుగు సంవత్సరము ఫలితము చూడగ నేనిని విత్తనములకూడ సరిగాపంటలులేవు. అతివర్షములచే పొలములు విత్తనములుపడక పంటలు చెడిపోయినవి. ఆ పంటలుయేమయిన లాభముకనుపడుటకు చెయ్యకుంటలలోనికి లేదాయెను. ఫసల్ రబ్బీకి భూములు దాతము చేసికొని విత్తనము వేసి, కొంత రేయుసమయము లోవరములపడినవి. యీవరములచే మొల్కలు లేక మొగులేలో పురుగువృత్తి అయినది. యీతీరు పంటలులేక పోయినప్పుడు లీదరయితులు సర్కారికం యెట్లు చెల్లించవలెను? తమ తమ పిల్లలు, తాము యెట్లుబ్రతుకవలెను? కావున భూమిశిస్తులో కొంతభాగము మన్నించి మాఫీ చేయవలయునని సర్కారువారిని ప్రార్థించుచున్నారు.

జీవరక్షా మండలి

జంతుబలి నివారణప్రచారము

(స్వకీయవిలేఖరి)

సూర్యాపేటతాలూకా నాగారం

కే. నారాయణరెడ్డిగారు యువకులు. ఉత్సాహవంతులు, కార్యదీక్షాపరులు. యీమధ్య వీరిగ్రామములో గత్తరఅను వ్యాధివచ్చెను. జనులు, అమ్మవారికు దున్నపోతులను, మేకలను, కోళ్లను, బలియిచ్చెదమని మ్రొక్కుకొనిరి. యీసమాచారమును రెడ్డిగారు తెలిసికొని సత్వరముగా మండలివారిని పిలువనంపిరి ౯-౧౧-౩౪ న, నగరమునుండి జీవరక్షామండలి ఉపదేశకులగు పాటిబండ్ల వేంకటసుబ్బయ్యశాస్త్రి సుప్రసాదు గోవిందరావుగారున్ను, భజనకున్ను బయలుదేరి నాగారము వెళ్లి నగరసంకీర్తనము చేసిరి, పెక్కువిధముల బోధించిరి వ్యాజలాంతసుజాపించిరి. రైతులలో ముఖ్యులగు కే. చినవెంకటరెడ్డిగారితో సాత్విక పూజ గావించుమని చెప్పిరి. వారంగీకరించిరి. ౧౧-౧౧-౧౩౪ న మండలివారు చెన్నైముల అను గ్రామములో ప్రచారముచేసి సూర్యాపేట వెళ్లిరి. నాటిరాత్రి పెద్దసభచేసిరి. దీపములుప్రదర్శించిరి పశుబలినిషేధమునుగురించి గంభీరమైన యుపన్యాసములనిచ్చిరి సుమారు ౧౬౦౦ జనులు హాజరైరి. పోలీసువారు చాలశ్రమపడి జనులను కూర్చుండబెట్టిరి.

౧౨-౧౧-౩౪ న రాయనిగూడెము వారు, వేపనపట్టు, కేతపల్లి నకిరేకల్. అను గ్రామములలో ప్రచారము గావించిరి అచ్చటినుండి, ఉపదేశకులు సుప్రసాదుగారు లేదియో పనివలన, నగరము ప్రయాణమైరి. సాయంత్రము మిర్యాలగూడెములో పెద్దసభ గావించిరి. వ్యాజకులాంతరు జూపించిరి హింసచేయకలదని బోధించిరి. సాధారణముగా జనులు ౨౦౦౦ వచ్చియుండవచ్చును.

౧౩-౧౧-౩౪ న వేములపల్లె, బుగ్గబావిగూడెము, షక్కుడేము, లప్పర్తి, సర్వయపల్లె యను పల్లెలలో ప్రచారము జేయుచు నల్లగొండచేరిరి. ౧౪-౧౧-౩౪న, వీధులలో తిరుగుచు పదునాలుగు స్థానములలో వ్యాఖ్యానములనిచ్చిరి.

౧౫-౧౧-౩౪ న, కంచనపల్లె వెళ్లిబోధించిరి. సాయంత్రము పురిల నల్లగొండ అంగడివీధిలో సభజేసిరి జనులు తండోపతండములుగా వచ్చిరి. అహింసోపదేశములను శాంతముతో వినిరి.

౧౫-౧౧-౩౪న, కరణపల్లె, ముప్పారెడ్డిగూడెము, చెరుపుగట్టు, నార్కట్ పల్లి, గుర్రంపల్లె అను గ్రామములలో ప్రచారము చేసి, రాత్రికి నగరము చేరిరి.

మిరియాలగూడెము తాలూకా రయితులదీనాలాపములు

కరువు పూరిగా వచ్చినది—౨౦౦౦౦ దండుగ.

బ్రరెలు ఆవులు కొడికట్టుచున్నారు

మ॥ రా॥ రా॥ శ్రీ టాస్కన్ దొరగారి సముఖమునకు.

అయ్యా, మిరియాలగూడెము తాలూకా రయితుల మగు మేము వినయపూర్వకముగ మనవిచేయునదేమనగా, గత [illegible] సంవత్సరముల నుండి [illegible] పంటలు ఫలించక పోవుట మే గాక [illegible] ఆర్థికముగ పడిపోయినవి. [illegible] తీతమాయెను.

ఈ సంవత్సరము ఆరంభమున వెష్టి తొగని చిన్న చిన్న వర్షములు [illegible] చెరువుల [illegible] జొన్న పయిరులను [illegible] ఫలించలేదు. [illegible] ఈ తాలూకాలో [illegible] ప్రధానముగ [illegible]. [illegible] చెరువులలోకి [illegible] వచ్చినవి [illegible] వేలమేర [illegible] జొన్న, [illegible] పంటలు [illegible] చేయుచున్నారు [illegible].

[illegible]

మహా ప్రభు [illegible]

[illegible] ఆపత్సరగా మా మొర నాలకించి మాకోర్కెలను తీర్చుదని కోరుచున్నాము.

౧. గత [illegible] సంవత్సరముల [illegible] వర్షాభావమువలన [illegible] పంటలు [illegible] కరువు [illegible] తగ్గింపవలెను.

౨. [illegible] ఆవులు [illegible] రైతుల [illegible] పశువులు [illegible] చేయవలెను.

౩. [illegible] మాకు [illegible] ఇప్పించుడు.

౪. [illegible] మిక్కిలి [illegible] చేయుచున్నాము.

ఇట్లు
విన్నవించు దీనులైన మిరియాలగూడెము తాలూకా రైతులు.

నిజాం రాష్ట్ర తృతీయాంధ్ర మహాసభ

ఆహ్వానసంఘము (ఖమ్మం)

యిదివరకు ప్రకటించిన విరాళములు, ౧౩౬౩
పై తారీఖువరకు (౧౦)

మ. రా. శ్రీ తాతా [illegible] గారు		౧౦
(శ్రీ కోయిదవరకు [illegible] వేసి [illegible])		
ఖానాపురము (౮౭)		
,,	[illegible] టాచార్యులు గారు	౧౦
,,	[illegible] నాగయ్య గారు	౨౫
,,	[illegible] చార్యులు గారు	౨౫
,,	గోపాలాచార్యులు గారు	౫
,,	వై. శ్రీరంగాచార్యులు గారు	౧
గోలకొండ [illegible] (౭౦)		
,,	[illegible] సత్యనారాయణ రావు గారు	౧౦
,,	[illegible] సామయ్య గారు	౨
,,	[illegible] సూరయ్య గారు	౧౫
,,	,, [illegible] య్య గారు	౨
,,	[illegible] శేషయ్య గారు	౧౦
,,	,, [illegible] య్య గారు	౫
,,	,, వెంకట [illegible] య్య గారు	౨
,,	[illegible] నారాయణప్ప గారు	౨
,,	రంగా [illegible] గుప్త గారు	౩
,,	[illegible] గురునాథం గుప్త గారు	౨
,,	[illegible] పుల్లయ్య గారు	౨
,,	చంద్ర [illegible] య్య గారు	౧
,,	[illegible] రామకృష్ణయ్య గారు	౨
శ్రీమతి [illegible] గారు		౨

అప్పనపల్లి (౯)

మ. రా. శ్రీ [illegible] గారు		౨
,,	,, [illegible] గారు	౨
,,	[illegible] గారు	౨
,,	[illegible] గారు	౨
తూర్పుకంచల్ల (౬౨)		
,,	[illegible] నారాయణ గారు	
,,	[illegible] రామయ్య గారు	
,,	,, [illegible] గారు	
,,	[illegible] గారు	
,,	[illegible] గారు	౬౦
,,	,, [illegible] గారు	
,,	,, [illegible] గారు	
,,	[illegible] గారు	
,,	[illegible] జగ్గయ్య గారు	
,,	,, భద్రయ్య గారు	
,,	[illegible] గారు	౧
,,	[illegible] గారు	౧

మొత్తము ౧౫౫౬

మిక్కిలి [illegible] విరాళములు [illegible] చేయుచున్నాము. [illegible] కృతజ్ఞతా [illegible].

ఇట్లు విన్నవించు
ఆ. [illegible] అధ్యక్షుడు
[illegible] కార్యనిర్వాహక సభ్యుడు.

శ్రీ రాజరాజ నరేంద్రాంధ్ర భాషానిలయము

గృహప్రవేశ, వార్షిక, రజతోత్సవములు

శ్రీ [illegible] కార్తిక బ॥ [illegible] శుక్రవారములలో [illegible] శ్రీ రాజరాజ నరేంద్రాంధ్ర భాషానిలయ నూతన మందిర ప్రవేశ వార్షిక, రజతోత్సవములు జరుపుకొందు [illegible] భాషాభిమానులందరు [illegible] చేయ ప్రార్థితులు.

ఇట్లు
విన్నవించు
[illegible]
ఆహ్వానసంఘ కార్యదర్శి.

మొయినుద్దౌల క్రికెటు టూర్నమెంటు

౩ వ దినము (౧౦-౨-౪౪ వ.)

మొయినుద్దౌల [illegible] క్రికెటు [illegible] ఫైనలు [illegible] ఆరంభమయ్యెను. [illegible] క్రికెటు [illegible] పరుగులు [illegible].

౧౧ - ౨ - ౪౪

నేడు మొయినుద్దౌల గోల్డుకప్పు క్రికెటు టూర్నమెంటు [illegible] ఫైనలు [illegible].

తృతీయాంధ్ర మహాసభ

ఖమ్మంమెట్టు

హైదరాబాదు ౧౨-౧౧-౩౪.

ఆంధ్రమహాసభయందు ప్రాయోగ్యులగు ప్రతినిధిగనో సభ్యునిగనో చేరుటకవకాశములను గాన ఆంధ్రులెల్లరకును యుండుటకును తమ తమ అభిప్రాయములను తెలియజేయుటకును పూర్తా వకాశము నుండును. సభయందెట్టి చర్చనీయమైన విషయము లైనను వాదోపవాదములు చేయుటకు అవకాశము కలదు. విలువ తలిపెట్టిన పనిలో సభ పొందబడు ఆధారపడి యుండును. శీర్ష విషయమును సంభాషణయందు ప్రతినిధులకెల్ల సమానాధికారము కలదు. అమూల్యమైన ప్రతినిధుల సంఖ్య యెక్కువైన యెడల అతిశయించును. అంతయులోపికి తావేలేదు.

మహాసభకొరకు సంస్థానమే ప్రధానాధారము కావున, విద్యా, నైతిక, ఆర్థిక, సాంఘిక విషయములపై చర్చ జరుగును. ముఖ్యముగా మహాసభవలన యేమేమి ప్రయోజనములు సాధించవలెనో నిర్ణయించి, అట్టి తీర్మానములను మనము స్మరిస్తూ యెంతవరకు కొనసాగించుకొనవలెనో ఆలోచించుట యవసరము. మనబుద్ధికి అంతర్రాష్ట్రములను పరిశీలించి కొత్త ప్రతివిషయమును విస్తృతముగా పరిశీలించిన నానాభావి ఫలితములను సుబోధముగా గ్రహింపగలము: సభాసమావేశ సమస్యలనెదుర్కొనుటకు ఆలోచించి నిర్ణయించుటకన్న సభయందు నూరావు ప్రతినిధులయెన్నికలను ప్రతిఘటించిన పలువిధముల మేలగును. ఈమహాసభ కొల్లాపుర సంస్థానములో యిప్పుడొక మహాసభా సమావేశమై యుండెడిది. కొన్ని యాటంకముల వలన సమావేశమయ్యె. ఇప్పటికి నాయకులయొక్క ప్రయత్నముల చేత ఖమ్మంమెట్టుయందు పూర్వపు గుణములను సంస్థానప్రభువుగారికి అనుమతించెను. ఇట్టియనుమతితో ప్రతిఫలము ననుభవించుట ఆంధ్రులవిధి.

సభాసమావేశమున కాబోవు వ్యయము లేవు. కావున సభాసమావేశ నిర్వాహము వలన ఖమ్మంమెట్టు నాగరికులుగల నగరవాసులు నవ రాజ్యప్రకాశరకము చిరస్థాయిగ నిలచియుండగలదు. కనుక ఆంధ్రులెల్లరు సమభావముచే తమ పురోభివృద్ధికై మహాసభ సమావేశమునకై సమస్త ప్రయత్నంతురని ప్రార్థన.

ఇట్లు
తడకమళ్ల శేషగిరిరావు
దేశముఖు

[మహాసభ ఖమ్మంమెట్టులో జరుగరాదని తలచినవారుకూడ యిప్పుడుమహాసభను తొలగించి నిశ్చయించుటచే పైచెప్పిన దంతయు అనవసరమే. గో. ప. సం.]

శ్రీకృష్ణ దేవరాయాంధ్ర భాషా నిలయము

హైదరాబాదు

పైనిలయపు ఎన్నికలసభ ౧౦నవంబరు శుక్రవారము నాడు జరుగునని ఇదివరకే ప్రకటింపబడినది.

సభ్యులు మహాజనసభయందు తీర్మానములను ప్రవేశపెట్టదలచినచో అసంగిత వారము దినములలోగ కార్యదర్శికి తెలుపుటకు ప్రార్థింపబడుచున్నారు.

ఇ. సీతారామరావు
కార్యదర్శి.

మలేరియా నివేదిక

౧౩౪౩ వ ఫసలీ ఆబాన్ నెలది

మ. ఘ. వ. నిజాం ప్రభుత్వ ప్రకటనశాఖవారినుండి ౩ నవంబరు ౧౯౩౪ నాడు మలేరియా నివేదిక ౧౩౪౩ ఫసలీ ఆబాన్ నెల దానిలోని విశేషములు క్రింద తెలుపబడుచున్నవి.

ఈనివేదిక మాసములో ఉస్మానియాఆసుపత్రిలో ౫౭౧ మందికిని, విక్టోరియా జెనానా ఆసుపత్రిలో ౨౫౪ మందికిని, మున్సిపల్ డిస్పెన్సరీలో ౨౫౦౯ మందికిని కొమాటిపుర డిస్పెన్సరీలో ౫౭౨ మందికిని; యాకత్పురలో ౫౭౨ మందికిని. ఇట్లు హైదరాబాదులో మొత్తము ౧౯౨౧ మందికి మలేరియాకై చికిత్సచేయబడెను.

ఈఆసుపత్రులలోను డిస్పెన్సరీలలోను మలేరియాకై చికిత్సకై వచ్చువారిసంఖ్య చాలవరకుతగ్గినది. ప్రజలు అనుసరించుచో మలేరియా కేసుల వికసము తగ్గించవచ్చును.

హనమకొండ, గోలకొండ మొదలగు ప్రదేశములలోను మొత్తము ౧౨౪౨ యిండ్లలోనికి మలేరియా సోకకుండ చికిత్సకై పోవుట కొనసాగును.

బావులు సిమెంటుతోను కాంక్రీటుతోను శాశ్వతముగ పూడ్చివేయబడినచో తాని కేవల్ బస్తాలలోను, కూ ఖాపంజహ గల్లీలోను, నాగరంజాలోను వల్లనోకై రెండుస్థానములు చేర్పరుపబడినవి.

నగరమందలి బావులు స్థిరముగా, ౩౦౩బావులు పూడ్చబడెను.

దారాబ్జీ సూబేదారుగారు మెదకు

వీరు ౧౩వ తేదీ శనివారము రోజున మెదకునుండి హైదరాబాదు వచ్చిరి. వారు రోజులవరకు మెదకునుండి హైదరాబాదులో బసచేయుదురని తెలియుచున్నది.

తాగకూడదు

౧౩ పాఠాగా నాటిరాత్రి ము, రెండవరాత్రి ము తుంగలు మరియు దానముల చేయకూడదు. అట్టి వారల కు వినియోగించకూడదు. ఇంకను వివరములు నడచినవారల యొక్క వివరములు చూచినయెడల చర్యతీసుకొనవలయును.

మేకస్టీగారు

వీరు పత్నీసమేతముగా ఆరోగ్య వెళ్లిరి.

శ్రీపతి రావుగారికి సెలవు

హైకోర్టు జడ్జి గారైన శ్రీపతిరావుగారికి రెండుమాసముల సెలవు ఇచ్చిరి. వీరికి కొన్నాళ్లు సెలవు దొరకెను.

నగరపుస్వేచ్ఛతోను ౧౯౩౪సాల్లో అయిదుగురితోను శుద్ధిచేయబడెను, తొల్లి ౧౨౧౩ సాల్లో మరుగున పడియుండిన ౧౨౧౦ సాల్లో ఇక్కడ సిటీకోతవాలు ౩౩౪సాల్లో శుద్ధిచేయబడెను. ౬౨౧౭ కుండీలు సామానులను పగులగొట్టబడెను.

మూసీనదిలో దోమలు లేకుండెను: హుస్సేను సాగరు చెరువు మూసివేసినది. ఇతర చెరువులు సరిగా శుద్ధమైనస్థితిలో ఉంచబడుచున్నవి.

దారిబత్తెము

అంజుమన్ (సత్య హిందూస్థానము) విద్యార్థులకు మౌల్వీ వాదీగారికి మెదడులకు కల్గిన దారిబత్తెమునకై సభవారు దయచేసిరి.

గ్రంథప్రచురణము

శ్రీరామమూర్తి సకాలేవనర్షి యను పుస్తకమును ప్రకటించుటకై ప్రధాన మంత్రిగారు రెండువేల రూపాయలు యిప్పించిరి.

మందుకాల్పులు

దీపావళిలో చేసిన ఏర్పాటులచే మందుకాల్పుల వలన బహు అగ్నిప్రమాదములు తెలుపబడినవి.

ముల్కీ గుఱ్ఱముల పశువుల ప్రదర్శనము

ప్రభుత్వవార్తాలయమునుండి ౧ నవంబరునాడు యీ క్రిందిప్రకటన వెలువడియుండెను:—

వాంకేదుజిల్లాలోచేరిన కొండాపురతాలూకాలోమాలి గావులో యీసంవత్సరముకూడనుయాత్రపవార్యుమున ఇష్పం దార్మగంకెరరఫ. [ళజవరి ౧౯౩౫] ప్రామాణిరశుద్ధ చతుర్దశి నాడు గుఱ్ఱములయొక్కయు పశువులయొక్కయు ప్రదర్శన మొక్కటిజరుపబడును.మ.ఘ.వ.నిజాంవారి రాష్ట్రమందు పుట్టినట్టివిగానే పెంచబడినటువంటి గుఱ్ఱములు పశువులుమాత్రమే యుందు రానియబడును. నాగర్ తరగతిలోనికిమాత్రము గైర్ముల్కీ గుఱ్ఱములుకూడ రానియబడును.

౧. గుఱ్ఱములయొక్కయు, పశువులయొక్కయుంయజమానులకు నగదురూపమునను, బంగారు వెండిపతకములరూపమునను బహుమతులీయబడును.

౨. మొదటితరగతిబహుమానము గలవారికిమాత్రమే సనదులుకూడ సంగబడును.

౩. పశువులను, గుఱ్ఱములను ప్రదర్శనములోచేర్పుటకు అధికమైనధార్జిగాని, ఫీజుగానియేమియు వసూలుచేయబడదు.

ప్రదర్శనమునకుద్దేశించబడినపశువులన్నియు, ప్రదర్శన భూమికావరములోనికి అధముపక్షము రెగంటలుముందు గానన్న తీసికొనిరాబడవలయును, ఆటుతర్వాతపరీక్షకులకమిటీ వారుప్రత్యేకముగ అనుమతించిననేదప్ప యేపశువుగాని రానియబడదు.

[౪] పాలిచ్చుపశువులు బర్రెలు, మేకలు పరీక్షకుల కమిటీయెదుటమూడుసార్లు పాలుపితుకబడును. పరీక్షకుల ప్రదర్శనములోపాల్గొనదలచువారికిసంబంధించిన అన్నివిషయములలోనుసర్వాధికారముండును.

౫. యీసంవత్సరము విలువగలబహుమతులు గుఱ్ఱములయొక్కయు, పశువులయొక్కయు యజమానులకేగాక ప్రదర్శనములోనికిరానియబడు ఆవులయొక్కయు మేకలయొక్కయు, యజమానులకుకూడ నియబడును.

౬. బంగారుపతకములు మొదటి జాతిగుఱ్ఱములకును, అన్నిటికంటెయెక్కువపాలిచ్చుదేవని దొంగ్రిఆవులకును యీయబడును.

౭. కార్యక్రమవివరములను ప్రదర్శనవారములో తెలిసికొనవచ్చును.

౮. ప్రదర్శనముయొక్క రుదన యెప్పటివలెనే గుఱ్ఱములపందెములుండును. అందులో మ.ఘ.వ.నిజాంగారి రాష్ట్రములోపుట్టిపెరిగిన రాయేండ్లవయస్సుగలగుఱ్ఱముల పందెము లకై పాలీరూ౧౦౦౦లవరకుబహుమానము ప్రత్యేకించబడినది.

౧౦.పశువైద్యశాఖవారు మిలిటరీశాఖకై నిజాంరాష్ట్రమునియుగుమంచిగుఱ్ఱములకు పుట్టినగుఱ్ఱములనుకొందురు. అనుతేలనియెందుకై తేకొనబడుచున్నవో అంహకుతగి యుండవలెను.

బి. శివరావుగారికి గాంధిగారి ఆహ్వానము

గాంధిమహాత్ముడు తలపెట్టిన అఖిలభారత గృహపరిశ్రమ సంఘము చేయవలసిన పనినిగూర్చి బి. శివరావుగారు మహాత్మునికేవియో కొన్ని సూచనలను పంపినారట. ఆసూచనలనుగూర్చియు, మరికొన్ని విషయములనుగూర్చియు చర్చించుటకై మహాత్ముడు శివరావుగారిని పిలిపించినారు. శివరావుగారు నవంబరు ౧౦ వ తేది మద్రాసువదల్ వార్ధాకుపోయిరి అమెరికారాష్ట్రాధిపత్యము వహించినతర్వాత మూజ్వెల్టుగారు అక్కడిపరిశ్రమలవృద్ధికై కొన్నియేర్పాట్లను చేసియుండిరి ఆయేర్పాట్లను యిండియా పరిస్థితులకు తగినట్లుకొద్దిగామార్చి ప్రవేశ పెట్టవలసినదని శివరావుగారు సూచించినట్లు తెలియుచున్నది.

శివరావుగారు మద్రాసులో బైయిండియన్ (యిండియాలో తయారైన వస్తువులనేకొనవలెనని ప్రచారముచేయు) లీగును స్థాపించినవారు. వారు పదియేండ్లకాలము మద్రాసుటెక్స్టైలు ప్రత్తిమిల్లుల పనివాండ్ర సంఘమునకు అధ్యక్షులుగానుండిరి. ఈమధ్యవారు యూరపులంతయుసంచారముచేసి తిరిగివచ్చిరి- అక్కడిగ్రామములను, వాటికై అక్కడిప్రభుత్వమువారు చేయుపనులనుశివరావుగారువచ్చిపరిశీలించియున్నారు.

గోలకొండ పత్రిక

శ్రీభావనామ సం॥ కార్తీక శు॥ ౧౩

సోమవారము

పరిపాలన—ప్రజాభిప్రాయము

యునైటెడు ప్రెస్సు వార్త యొకటి బరోడా ప్రభుత్వము వారు యిపుడు వివిధశాఖలు పనిచేయుటలో యేవేనిలోపము లున్నచో చూపించి వాటినిపోగొట్టుటకు సూచనలను చేయవలసినదని ప్రజలను ప్రభుత్వోద్యోగులను కోరుచు ఆజ్ఞాపించిరని చెప్పుచున్నది.

ఇపుడు యీ భారతదేశమునందలి సంస్థానములందు సామాన్యముగ నిరంకుశపాలన ఆచారమైయున్నది. పత్రికా స్వాతంత్ర్యము చేయబడిన శాసనము చాలతక్కువ. ప్రభుత్వాధికారుల యిష్టమునకు న్యాయసమ్మతముకైన ఆటంకములులేవనియేచెప్పవచ్చును. అటువంటి పరిస్థితులలో మైసూరు, తిరువాన్కూరువంటి రెండుమూడు ఉదారప్రభుత్వములలో బరోడా యొకటియని పేరుగాంచినదన్న విశేషమేయనవచ్చును.

ప్రభుత్వము పరిపాలనకుసాధనము. పరిపాలనమనగ ప్రజలకొరకే కదా! కాబట్టి ప్రజలకుఉపయోగముచేతనే ప్రభుత్వముయొక్క అవసరము సమర్థింపబడును.

ప్రజలకు యేప్రభుత్వముయొక్కపరిపాలనయందు ఆదరముఉండునో ఆప్రభుత్వము విమర్శలకు భయపడవలసినపనిలేదని యిప్పటి బరోడా ప్రభుత్వముయొక్క ఆజ్ఞసూచింపుచున్నది. ప్రజలలో ఎవరెవరికి యే యే ప్రభుత్వచర్యలవలన యెట్లెట్లు అసౌకర్యములుకలుగునో ప్రజాహితమే ప్రధానోద్దేశ్యముగ నెంచు ప్రభుత్వములుగుర్తించవలసియుండును. లేనిచో ఎక్కువమంది ప్రజల సౌఖ్యమునకనుకూలముగ పరిపాలన నిర్వహింపబడుట కష్టము. బరోడా ప్రభుత్వముయొక్క ఈ ఆదర్శము యితరసంస్థానప్రభుత్వములన్నింటికిని మార్గదర్శకముగ నుండదగినట్టిది.

హృదయపూర్వకముగ ప్రజాహితమునకై పాటుబడు ప్రభుత్వము తనవివిధశాఖలు చేయు పనులను ప్రజాభిప్రాయమునకువదలి నిర్భయముగ నుండవచ్చును. అటువంటి ప్రభుత్వము పత్రికలకు సంకెళ్లువేయుశాసనములను పత్రములలోని కెక్కించ బనిలేదు; బహిరంగసభలను యేదోయొకప్రత్యేకభయకారణముఉన్ననేతప్ప జరుగనీయకుండ ఆపవలసిన పనియుండదు.

—

మాతృభాషలో విద్య

హైదరాబాదు ఉపాధ్యాయ మహాసభకు అధ్యక్షత వహించిన మెకెన్జీగారు మొదటిరోజు తమ అధ్యక్షోపన్యాసమునుగూర్చి సభవారు చర్చించుటకు అవకాశమిచ్చిరి. అప్పుడు రాజకీయశాఖామాత్యులగు నవాబు మెహిదియార్జంగుబహదరుగారు గ్రామములలోని పాఠశాలలలో మాతృభాషలద్వారా విద్యనేర్పవలెననగా అధ్యక్షుని అభిప్రాయమేమో తెలిసికొనగోరిరి. మెకెన్జీగారు వెంటనే ఆ స్కీములో మాతృభాషయనగా చదువువారిది యేభాషయో ఆభాష అని అద్భుతముగా జవాబిచ్చిరి. మెకెన్జీగారి స్కీముప్రకారము గ్రామములలో సెకండరీ పాఠశాలలలోకూడ ఇంగ్లీషు చెప్పరాదు, అంతయు విద్యార్థుల మాతృభాషలోనే యుండవలెను. నగరములోకూడ మాతృభాషలోనే విద్యయంతయు నేర్పబడునుకాని భేదమేమన నగరపుబళ్ళలో యింగ్లీషు నిర్బంధము చేయబడును. ఇంగ్లీషుమాటయెట్లున్నను, విద్యనంతయు అధమపక్షము ప్రస్తుతము సెకండరీదశాంతమువరకైనను విద్యార్థులమాతృభాషలోనే నేర్పుపద్ధతియెప్పుడు వచ్చునాయని ఆంధ్రులు ఆశతో యెదురుచూచుచున్నారు.

—

స్థానిక వార్తలు

రాకపోకలు

మిర్జాయారుజంగు మీరుమజ్లిస్ హైకోర్టుగారు ఔరంగాబాదుకు పోయియున్నారు వారింకను మూడురోజులక్కడనేయుందురని తెలియుచున్నది.

—

శాసన నిర్మాణసభ

,,రాజకమండలికి ఉన్న చేరవలసిన సర్కారుఆలీ'' దఫా (౨) జిమన(బి) ప్రకారము న్యాయవాదులపక్షమున పండిత వినాయకరావు శాస్త్రులుగారును, మౌల్వీమీరుఅక్బరు అలీ శాస్త్రులుగారును రెండుసంవత్సరముల కాలము శాసన నిర్మాణసభ్యులుగ ఎన్నుకొనబడిరి. వారు ౮ ఆబాను ౧౩౪౦ ఫసలీనుండి ౭ ఆబాను ౧౩౪౨ ఫసలీ వరకునుండుట మంజూరియివ్వబడినది

— —

ఉద్యోగసంబంధపు మార్పులు (తబాదిలాలు)

మహారాజబహద్దరు సదరుఆజము గారి ఆజ్ఞప్రకారము ఆహమదుయారుజంగు సెడిను డివిజనుమొవ్వము తాలూకదారుగారు ఉపకారవేతనము (పెన్షను)పొంది వేరగుటచేతను, మరియు, మౌల్వీరహమతుల్లా మౌల్వీఅహమదుల్లగారు వనపర్తి సంస్థానమునుండి తిరిగివచ్చుటచేతను యీక్రింది విధముగ మార్పులు(తబాదిలు) కలిగినవి.

మౌల్వీ అహమదు మొహియుద్దీన్ సాహెబ్ రజవి భువనగిరి డివిజను మొవ్వము తాలూకదారు గారు బీదరుడివిజనుకు మార్చబడిరి.

మౌల్వీ కలీలుల్లహుస్సేనిసా॥ మొవ్వము తాలూకదారుగారు పర్భనిడివిజనునుండి భువనగిరిడివిజనుకు.

మౌల్వీ అబ్దుల్ హాఫీసా॥ మొవ్వము తాలూకదారు నాగరుకర్నూలుడివిజనునుండి పర్భనికి.

మౌల్వీ బుయిపలాయుద్దీన్ మొవ్వము తాలూకదారు నల్లగొండ డివిజనునుండి నాగరుకర్నూలుకు.

మౌల్వీ అమానతుల్లాఖాను గారు వనపర్తి సంస్థానమునుండి నల్లగొండడివిజనుకు.

అహమదీయారుజంగుగారు ఉపకారవేతనముతో ౧౫ దై ౧౩౪౦ సాలునుండి దరఖాస్తు పెట్టుకొన, గుల్బర్గ సూబెదారుగారి సిఫారసుపైన వారిదరఖాస్తు మంజూరి చేసుకొనయినది.

— —

ఉస్మానియా ప్రిన్సుపాలుగారికి వీడ్కోలు

— —

ఈ నెల ౧౭ తేదీ శనివారము ఉస్మానియా కళాశాలలో విద్యార్థులపక్షమున ఉపప్రిన్సుపాలు మౌల్వీఅబ్దుల్ రహమాను సా॥ గారిఅధ్యక్షతను యిప్పటిప్రిన్సుపాలు మరియు ప్రొఫెసరు మెకెన్జి గారికి సన్మానసమావేశము యిచ్చుటకై ఒకసభ సమావేశమయినది. అబ్దుల్ రహమాను సా॥ పూర్వపు ప్రిన్సుపాలుగారికి, మరియు మెకెన్జి గారికివిద్యార్థులపక్షమున సన్మానపత్రము అర్పింపబడెను అల్లామాబర్కి ప్రొఫెసరుగారు ఉపాధ్యాయులపక్షమున మాట్లాడిరి.

పిమ్మట గులాము మహమ్మదు గారుపన్యసించిన తరువాత అబ్దుల్ రహమాను పూర్వపు ప్రిన్సుపాలుగారు గత పది సంవత్సరముల అభివృద్ధినిగురించి విపులముగా నుపన్యసించిరి

మెకెన్జిగారు కృతజ్ఞతను తెలిపుచు అమూల్యోపన్యాస మొసంగిరి.

—

చేనుమాగ్గములో హత్య

— —

మారుతూరు నేగామను చరిత్రాలూకాలో చేరినది. ఇక్కడి చెన్నైపాలెరా ఎవరోవచ్చి ఒక స్త్రీనిహతుకవిచిచి పసొమ్ము లెత్తుకొనిపోయిరి ఆస్త్రీతనచేనును పోవుచుండెనట. పోలీసువారిప్పుడు దీనినివిచారించుచున్నారు

— —

దొంగతనము

— —

చరికైదరాబాదు శహ్రములో మీరుసాదతు అలీసా లోకల్ ఫండుకర్క యింటిలో తాళము విరుగగొట్టి ఎవరోజొరబడి రెండువేలరూపాయల సొమ్ము దొంగిలించిరి. దొంగనుపట్టుకొన్నవానికి నూరురూపాయల బహుమతియని పోలీసువారు ప్రకటించియున్నారట

—

యువరాజుగారు నిజామాబాదులో

— —

మనయువరాజాగారు పతీసుతసహితముగా గురువారమునాడు సాయంత్రము నిజామాబాదుప్రవేశించిరి.

మార్గమధ్యము నకామారెడ్డిలో కొంచెము సేపు ఆగిరి వరంగలునూ బేదారు గారివలన సన్మానమునుపొందిరి

విద్యుద్దీపప్రారంభోత్సవమును చూచుటకై కూడినవేలకొలది జనులుసంతోషించుచుండ యువరాజాగారు విద్యుచ్ఛక్త్యాలయమునకుదయచేసిరి సన్మానపత్రమునకు ప్రత్యుత్తరమొసగి సాయంత్రము ౬గం॥ వేల దీపోత్సవము జరిపిరి. యువరాజదంపతులు పుష్పమాలంకృతులైరి

తరువాతి పురోద్యానములో నిజాముసాగరు ప్రారంభోత్సవము జరిపిరి శుక్రవారమునాడు నిజామాబాదు మసీదులో నమాజుచేసిరి.

నిజామాబాదునందు రామస్వరూపు,రామచంద్రుడు మొదలగు సాహుకారులు కమానులు ఈసందర్భమునకై కట్టించి తమ ప్రభుభక్తిని ప్రకటించిరి.

— —

శ్రీ రాణీగారి ప్రయాణమాగుట

—

శ్రీరాణీగారు ఔరంగాబాదువెళ్లు సంకల్పము ప్రస్తుతము ఆగిపోయినది అవిషయమైన ప్రయత్నములు ఔరంగాబాదులో జరుపబడినవని తెలిసినది.

—

నిజాం కాలేజి ఖేలనములు

— —

ఈకాలేజియొక్కయు,మదరసా ఆలియాయొక్కయు స్పోర్ట్సు (ఖేలనములు) 2 డిసెంబరునాడు జరుగును.

—

తుపాకులలో గలియుట

—

గత శుక్రవారమునాడు ఆడ్డిగిమెట్టులో ౧౦ మంది (ముగ్గురుపురుషులు తక్కినవారు స్త్రీలు) తురకలలో కలుపుకొనబడిరి. వీరు కోలీసులస్థులగు హిందువులు.

—

వివాహవ్యయముల తగ్గించు ఉద్యమము

—

పరివారరాష్ట్రములో ముల్లాలు పంథు పరిష్కారణము అనుపట్టుదలతో ఆచరణలోపెట్ట యత్నించుచున్నారు.

ఇప్పుడిప్పుడువారు పెండ్లిఖర్చులతగ్గించుటకై ఉద్యమించుచున్నారు. ౧౩౦లకంటె యెక్కువ పెండ్లికూతురిబంధువర్గముకియకూడదనివారిపట్టు. అయితే యీదరకు అక్కడిపెద్దలంతా కష్టపడుటలేదు

యీనడుమ ఒక పెండ్లిలో పెండ్లికూతురి పక్షమువారికి కోపమువచ్చి పెండ్లికొడుకుపక్షము వారిపైబడి ఒకరిని చంపి ఆకేసులను గాయపరచిరి.

—

చేతవ్రోలు మునగాల జమీందారీల దావా

చెన్నపురి నవంబరు ౪ :—

మునగాల జమీందారీయందలి వీరపురమను గ్రామములోనున్న ఒకయిల్లు, భూమి తోట వగైరా ఆస్తియొక్క హక్కునుగురించి చేతవోలు జమీందారుగారికిని మునగాల జమీందారిగారితరఫున వారిగుమాస్తాయగు ఆర్ నారాయణరెడ్డిగారికిని దావాయొకటి జరిగినది. చేదు హైకోర్టులో న్యాయ్ బరర్ గారిసమక్షమున ఇరువిషయములైన మూడు రివిషను పిటిషనులపై విచారణజరిగెను క్రిమినల్ ప్రొసీజరుకోడుౘ౧౪౫ వ సెక్షన్ ప్రకారము బెజవాడ సబుడివిషనల్ మేజస్ట్రేటుగారు విచారణ గావించి క్రి ప్రొ కోడు ౧౪౫ వ సెక్షనుననుసరించి ౧౯—౫—౧౯౩౩ న గావింపబడిన ప్రిలిమనరీ ఉత్తరువునకు రెండుమాసములకుముందు చేతవోలు జమీందారుయొక్క అనుభవములోనే యుల్లున్న, యింటి స్థలమున్ను యున్నటుల యుకాపైనందునను, అలోపుగా బలవంతముగా ఆయాస్థలములు వారిఅనుభవములోనుండి తొలగింపబడినవని కోరుచూ చేసిన దరు ఇంటిని, ప్రదేశమును చేతవోలు జమీందారుగారి పరమొనర్చిరి తోటవిషయమై చట్టముప్రకారము చేతవోలు జమీందారుగారే స్వంతదారులని తేలినప్పటికిని, యెవరియొక్క అనుభవములోనుండెనో నిర్ణయించుటకు తమకుసాధ్యము కాలేదను కారణమున జగి వ్యాప్తిపెటబడిప్యూటి తాసిల్ దారును రిసీవరుగా నియమించిరి

ఈయుత్తరువుపైని హైకోర్టులో న్యాయ్ బరర్ గారి సమక్షమున మూడు రివిషను పిటిషనులు దాఖలు చేయబడెను. కాని యింటిని యింటిప్రదేశమును గూర్చినపిటిషను ఉపసంహరించుకొనబడెను తోట విషయములో పృథయుకతులు తమకేహక్కుగలదనివాదించిరి ఉదకహ్యాయమూర్తులు సబుడివిజనల్ మేజిస్ట్రేటుగారివుత్తరువును ఖాయపరచుచు మూడుపిటిషనులకొట్టివేసిరి. మ్యాకెంజు గ్రాంటు, కే కామేశ్వరరావుగార్లు చేతవోలు జమీందారుపక్షమునను, వి యల్. యతిరాజ్, పి సత్యనారాయణరావు యన్. వేణుగోపాలరావుగార్లు మునగాల జమీందారుపక్షమునను వాదించిరి

ఆబ్కారిశాఖలో మదరాసు సబిన్స్పెక్టర్లు

మ. ఘ. వ. ప్రభుత్వప్రకటనశాఖవారు ౪వ నవంబరు నాడిట్లు దెల్పినారు:—

ఆబ్కారిశాఖను సంస్కరించువిషయములో, ఇక్కడి ఆబ్కారిశాఖవారు మదరాసు ప్రభుత్వమునుండి కొందరు సబిన్స్పెక్టర్లను కొంతకాలమువరకు అడిగింపించిరనియు, యీ సబిన్స్పెక్టర్లు మదరాసుపద్ధతి పరంగా యేర్పాటు చేయుటకై వివిధజిల్లాలలో నియమింపబడుదురనియు కొన్ని పత్రికలలో ప్రకటింపబడియున్నవి. ఈవార్త సత్యమే. ఈరాష్ట్రములో మదరాసుపద్ధతిని సరిగాయేర్పరచుమనని సూచనచేయుటకును, ఇక్కడి ఆబ్కారిశాఖయందలి సబిన్స్పెక్టర్లకు ఆపద్ధతి యెట్లుపనిచేయునో తెల్పుటకును మదరాసు సబిన్స్పెక్టర్లు ప్రస్తుతము రెండేండ్లవరకు పనిచేయుటకై రప్పింపబడినారు.

గోలకొండ కవులసంచిక


ఇంతవరకు క్రొత్తగా కవిత పంపిన కవులపేర్లు

౩౫౩ పచ్చ్యదలీ
౩౫౪ పాలకంటి పుల్లమరాజు
౩౫౫ ధర్మయ్యాచారి
౩౫౬ అనంతకిషన్ రావు
౩౫౭ ముదిగొండ శంకరశాస్త్రి
౩౫౮ శ్రీకృష్ణానంద భారతీదీక్షితులు
౩౫౯ దొంతు వెంకటాచారి
౩౬౦ యోనువరం వెంకటరాజా
౩౬౧ పులిజాల వెంకట రంగారావు
౩౬౨ మరింగంటి లక్ష్మణాచార్యులు
౩౬౩ బొమ్మపల్లి విశ్వనాథరావు

—రియో—

వలన

మీరు ఖర్చుచేయు డబ్బుకు సరిపోవు ట్రక్కు విలువ లభించును



౧½—౨½ టన్ను ౧౦౫౦౦ పౌండ్లు గ్రాసు స్పీడువాగను బొమ్మలో చూపబడినది.

ఇప్పటి రియోట్రక్కులను మార్కెట్టులోని మరిదేనితోగాని సరిపోల్చరాదు. రియోట్రక్కు గోల్డు క్రౌను యింజినులను ఉపయోగించును. ఆ యింజినుల వలన ట్రక్కులవల్ల నిజముగా కలుగవలసిన ప్రయోజనము కలుగును. రియోకు ఉండు ట్రక్కు ఫ్రేములు, ట్రక్కు యిరుసులు, ట్రక్కు ట్రాన్స్మిషనులు, ట్రక్కు టైరులు, ట్రక్కు బ్రేకులు, అన్నియు యిట్టి భాగములే గాని ప్యాసెంజరు కారుల భాగములుమాత్రమే కావు.

మరి క్రొత్తగా తగ్గించబడిన రియో ధరలను ఇతరముల ధరలతో పోల్చుడు

రియో ధరకంటె యెక్కువ ధరను చెల్లించవలసిన అవసరమే లేదు. కొనవారిలో మంచి తెలివిగలవారి అభిప్రాయములో, అంతకంటె తక్కువ ధరకు యత్నించుట అవివేకము.

రియోస్పీడు వాగన్లును ట్రక్కులును ౧½ టన్ను మొదలుకొని ౬ టన్నులవరకు నుండును. ౨౩ వీల్—బేసులు, ౬'౪—౯'౩ ట్రాక్టర్—ట్రెయిలర్ యూనిట్లు ౧౫౦౦౦ మొదలుకొని ౩౭౦౦౦ గ్రాస్ పౌండ్లవరకు నుండును.

వివరములకు, తక్కువ ఖర్చుతోటి ట్రక్కు పనిచేయుటలో రియో తక్కిలవాటిని మించిన దేలయైనదియు కారణములను తెల్పు బొమ్మల పుస్తకమునకై ఈరోజే వ్రాయుడు.

మీకు వచ్చి పనిచేయించి పరీక్షించుకొనవచ్చును.

సోలు యేజంట్లు　　　　స్టాకు ఉంచుకొనువారు

ప్రభాకర్ అండుకో　　　గ్యారేజి, ఆటో మొబైల్ యింజనీర్లు,

కేమ్సుస్ట్రీటు, సికింద్రాబాదు (దక్కన్)　　సికింద్రాబాదు

మంచి జరద

దేక్నేమే నజర్ ఆతాహై. కాలాజరద తైరకీ తబ్బీపుషూలోంసే నిరాలాజరద ఫార్ కిజాక్ ఆర్ ఖుష్బూలో అసిలియ్యత్ యహీహషుక్. అంజుమన్ సేఠీ అలాహై పట్యాలజరద.

మిల్నేకా పతా

యం. డి. దత్తాత్రేయకంపెని సుల్తానుబజారు హైదరాబాదు దక్కన్,

ఫీ తులా రు ౦—౪—౦　ఫీ సేర్ రు ౫—౦—౦

బాలామృతము　　"సద్వైద్యశాల" నంజనగూడు　　తైలములు

నంజనగూడు పండ్లపొడి

జీవామృత　　మహాసౌభాగ్యశుంఠి　　చ్యవనప్రాశ

డిపో: యజ్ఞయ్యగారిమేడ [సాకుంచుకొనువారు] హైదరాబాదు, సికింద్రాబాదు, హనుమకొండలో గలరు

వరుసగా నాలుచోట్ల టక్కరుయిచ్చిన మోటరు

చూ ప్రైవేటరు కోనకరెండుకూములగాత్రికి ౮_౧౦౩ జంబురుగల మోటారుకొకటి గౌలిగూడనుండి వచ్చుచుండగా గోలుబంగళావద్దరయిదరయియుఖకులకుటక్కరయి కొనా యిరువురు మార్చిల్పి తలపడిపోయిరి. కొన్ని గజములదూరము పోగా శే రోడ్డుప్రక్క నిలిచిన యొకటాంగాకుపోయి తగిలినది. ఆ టాంగాలోకొందరు స్త్రీలుండిరి. టాంగాచాలనష్టమే యయినది. కొనిబండిలోనివారికేమిఅపాయముకలగలేదు. మోటరింతదరకొగక శే షంకయన్నబంగళాదగ్గరఒక సైకిలునుటక్కరిచ్చి అగక నేమోటరు శెడ్లుచుండుట చూచిఒక మోటరుబస్సు డ్రైవరుఆకలిపాలపడి పరుగెత్తుట మొదలుపెట్టెను. యీమోటరుపాతవాల్ళదిదగ్గర ఒకయినుపస్తంభమునుతగిలి ఆగినది. బస్సుడ్రైవరు మోటారును డ్రైవరునుపట్టుకొని అఫ్జలుగంజు పోలీసునాకు కప్పగించెను పోలీసువారు పంచనామా చేసుకొని దెబ్బలు తగిలినవ్వారిని మోటరుపయి దిఖానాకు పంపిరి.

ఇస్లామిచట్టము

పెషావరు, నవంబరు ౩

స్త్రీలకు వారసత్వపుహక్కులనిచ్చు ఇస్లామిక్ ఖానూను అచరణయందుంచవలెనని కోరు ఆవధికొరచిత చట్టమును ప్రజాభిప్రాయమునకై ప్రచారముచేయించుటకు సరిహద్దుప్రాంత శాసనసభవారామోదించిరి. మతవిషయము లలో ప్రభుత్వమువారు తటస్థులుగానే యుందురని ప్రభుత్వముతరపున ఆర్థికసభ్యుడు కన్నింగుహాంగారు సభలో అర్థభాషయందుపన్యసించిరి. దీని ఉద్దేశములో ఉపన్యసించుటకే ప్రథమము సభను శేదినిర్ణయముతోకాయిదావేసిరి. (అ ప్రె.)

కమ్యూనిష్టులపై పోలీసులదాడి

బొంబాయి, నవంబరు ౬

బొంబాయిలో యంగువర్కర్సు లీగు మొదలగు కమ్యూనిస్టు సంఘములు ఆక్రమసంఘములని నిన్న ఉదయమున ప్రభుత్వమువారి యుత్తరువు జారీచేయబడినతరువాత, పోలీసువారు నగరములో నాలకేసారి కమ్యూనిస్టుసంఘముల కార్యాలయములన్నిటిని సోదాచేసిరి, అన్ని కార్యాలయములును మూయబడి తాళము వేయబడియుండెను. పోలీసువారు వాటి తలుపులలు తెరచి, అందుగాన్పించిన కాగితములన్నిటినిస్వాధీనపరచుకొనిరి.

కాన్పూరు స్వదేశీ ప్రదర్శనము

లక్నో, నవంబరు ౪

డిసెంబరునెల మొదటితేదీని లక్నోలో ప్రారంభము కానున్న స్వదేశీ ప్రదర్శనమును అబ్దుల్ గఫూర్ ఖానుగారు తెరచెదరని గాంధిమహాత్ముడు ప్రదర్శనసంఘము వారికి తంతివార్తపంపెను. గఫూర్ ఖానుగారు ... పుడు చాల ... సంఘము ... వారును, కాంగ్రెసుసంఘము ... ముఖముగా ... ములను సమర్పించెదరని తెలిసినది

విరిగిన యెముకలు సరిచేయుటకు ఆవు కొమ్ములు

ఆవుకొమ్ములను క్రొత్త ఉపయోగమునకు ... బడినది.

విరిగినయెముకలను గుచ్చుటకు బెజ్జుటకు ... ఆవుకొమ్ములనువాడవచ్చునని ఒక మెక్సికో డాక్టరు కనిపెట్టినారు.

ఆకొమ్ములవల్ల విరిగినయెముక ... కదలకుండ నిలుపబడుటయే గాక ... శరీరములోకి ...

అమెరికాలో ప్రత్తిపంటను తగ్గింపు

1935 లో పండించవలసిన ప్రత్తినిగూర్చి అమెరికా వ్యవసాయశాఖాప్రభుత్వము వారొక కార్యక్రమమును తయారుచేసిరి. వ్యవసాయశాఖా కార్యదర్శి వాలిసిఆమోదించుననిశ్చయించినచో ప్రత్తిపంటను విస్తారముగ తగ్గింపవలెననిరి. సహకార పద్ధతులతో వ్యవసాయము చేయువారికందరకు దీనివలన ... వ్యవసాయమునకు అవశ్యకతలెననిరి. నూటికి 25 చొప్పున ప్రత్తిపంటను తగ్గించవలెనని వ్యవసాయశాఖాకార్యదర్శి తలంచెను. జర్మనీతో వ్యాపారము ఆలోచనలోవున్నది. జర్మనువర్తకులను అమెరికాతో కొన్న 500,000 ప్రత్తి బేళ్లను అమెరికానుండి జర్మనీకి తీసుకొనునట.

తుదకు భారతీయ వైమానికులకు సర్కారు నౌకరి

బెంగాలు పైలట్ సర్వీసులో భారతీయులను ఆఫీసర్లుగా నియమించినారు. భారతీయులకిట్టి ఉద్యోగములనిచ్చుటకిదే ప్రథమము. భారతీయులకిట్టి ఉద్యోగములనిచ్చుట బ్రిటిషుప్రముఖులలో కొందరికి గిట్టదు. కాని వరకు ఓడలలో భారతీయులు వేల్పుతో నే పనిచేయుచుండిరి. భారతీయులనిప్పుడు ... గా నియమించుటవలన భయపెరిడో విద్యనేర్చినవారిలో ఎవ్వరును తమకుతగిన ఉద్యోగములు దొరకవని, నిరుద్యోగులౌదురని ఉద్యోగము లిచ్చుటకు ప్రయత్నము చేయుచున్నారు. అని ఆంధ్రపత్రిక వ్రాసినది.

నవ్వులమూట

(కె. నారాయణరెడ్డి)

శివయ్య:—నిన్ను చూస్తే నవ్వొస్తుంది!
రంగయ్య:—కాకంసరిగా చేయలేదేమో?

* * * * *

నారాయణ:—పంతులుగారు క. X. అనకేతము తెలుపదు,
పంతులు:—అవును లేదు.
లక్ష్మినర్సు:—అట్లయితే కంపతీలకుకు గంపతలవచ్చునా!

* * * * *

గిరీశం:—రాత్రిమోటరు ఎక్కినట్లు కలవచ్చింది.
రమేశం:—అట్లాగే బెజవాడవెళ్లకపోయినావా!

* * * * *

పటేలు:—జాట్లుకిరూపాయి వసూలుచేస్తా.
కొండయ్య:—నేను జాట్లుకొరగించుకుంటే నష్టపరచుకుంటాను.

శ్రీ దయానందఋషిగారి నిర్వాణోత్సవము

(ఒక విలేఖరి)

౧౯౩౮ నవంబరు ౭వ తేదినాడు హైదరాబాదు సుల్తాను బజారులోని ఆర్యసమాజ మందిరములో స్వామి దయానంద సరస్వతిగారి సాంవత్సరికోత్సవము వైభవముగ జరుపబడెను. ఈమహర్షి గారు దీపావళినాడు నిర్వాణము జెందిరి. ఈరోజు ఇతరహిందువులు దీపములను వెలిగించి పండుగ చేయుదురు. అదే ఆర్యసమాజీయులు తమ గురువుగారి నిర్వాణమునకై స్మరించుచు ఆర్యసమాజ భవనము ఉత్సాహవంతులగు ప్రేక్షకులచే సంపూర్ణముగా నిండియుండెను. గాలరీలో స్త్రీలుకూర్చొని యుండిరి. ఈ ఉత్సవము ప్రసిద్ధికెక్కిన భజనలతో ప్రారంభమయ్యెను. పండిత లక్ష్మీశంకర గారు మరణములో సుఖము అనుటపై ఉపన్యసించి పిదప సాయంకాలము ౬ గంటలకు నిజాం ప్రభుత్వపు ధర్మశాఖా కార్యదర్శియగు నవాబ్ జఫర్ యార్ జంగ్ బహదూరుగారు సభ్యులకు తగిన విధముగ పరిచయము చేసిరి. అంతట నవాబ్ సాహెబుగారు శరత్కాలీన ఉపన్యాసము ప్రారంభించి స్వామి దయానంద సరస్వతిగారి జీవితవిశేషములను వర్ణించి, సత్యము, బ్రహ్మచర్య జ్ఞానాధిక్యము మొదలగు విషయములను కనుగొనుటకై పాటుపడుచుండెను. అస్వామిగారు మానవులు ఆధ్యాత్మికాభివృద్ధికొరకై జీవితమును వినియోగించిరని చెప్పిరి. నవాబ్ సాహెబ్ గారు ... ఉపన్యసించి ధర్మము ప్రతియొక్కరి పేర ప్రాణికోటిని హింసించరాదనియు, సౌశీల్యము, ద్వేషబుద్ధి లేని సరమతసహనమును ప్రేమను అవలంబించవలెనని చెప్పిరి. ప్రతిదినము యజ్ఞములో పరిగణించవలెనని నిర్వహించి, దాతృత్వమునకు మనమందరము సత్యము నవలంబించి సంసిద్ధులు కావలెనని చెప్పి నవాబు గారు తమ ఉపన్యాసము ముగించిరి. పిమ్మట దివాన్ బహద్దూరు అరవముద్దయ్యంగారు స్వామిగారి జీవిత చరిత్రను గురించి గొప్పగా ఉపన్యసించిరి. వారు స్వామిగారి సత్యము చెప్పుటయందు గొప్పవారని చెప్పిరి. దివాన్ బహద్దూరుగారు కొన్ని ఉదాహరణములను చూపి, పాపమునుండి పుణ్యమును వేరుచేసి ఎట్లు చెప్పిరో అట్టి ... సంఘ ప్రవర్తనగల్గి యుండవలెననిరి. తరువాత గురుకుల కాంగ్రి స్నాతకుడగు పండిత నరేంద్రగారు ఉపన్యసించిరి ధర్మమెప్పుడు ... మానవ రక్షణార్థమై ఏర్పడిన గొప్ప సాధనమనియు, స్వామి దయానందగారు ఆదిశిష్యులలో ఒకరనియు చెప్పిరి. స్వామిగారు సత్యము ... యుగములో ... నిర్వహించిరనియు చెప్పిరి. పండిత గోపాలరావుగారు నవాబ్ సాహెబ్ గారున్ను దయానంద సరస్వతిస్వామిగారి జ్ఞాపకార్థమై జరిపిన ఈ సభకు వచ్చినందులకు కృతజ్ఞత తెల్పిరి.

ప్రవ్యాపహారణము

రాయచూరు జిల్లాలోని భూకర్షణశాఖలో ఉద్యోగియగు అబ్దుల్ వహాబు అనునతడు రెండువేల తొమ్మిదివందల రూపాయల అపహరించినాడని నేరము మోపబడి పోలీసువారి కప్పగించబడి యుండెను. ఇతడు ఇప్పుడు చాలాను అయినది.

ఉద్యోగవిషయములు

మహారాజా బహదూరు కిషన్ ప్రసాదుగారి అభిప్రాయమును ... గారు ... ఉద్యోగమునకు ... ప్రభుత్వము ... నియోజించిరి ... కాలేజి ప్రిన్సిపాలుగనుండిరి.

మహారాజా బహద్దురుగారు

మహారాజబహద్దురుగారు ... ఆక్కడి ... మాసములో తెలియుచున్నది. ... ప్రవర్తనము మహారాజబహద్దరుగారు ... జరుగునని తెలియుచున్నది.

ఉపాధ్యాయుల సభ

ఈసభ ... జరుపబడెను. అధ్యక్షులగు వేంకటసుబ్బయ్యగారు ... ఉపన్యాసములు చేసిరి. ... బహుమానములు ఇవ్వబడినవి. ... ప్రభుత్వమునకు ... చేసిరి.

నిజాం రాష్ట్రమందు ధరలు

౧౯౩౮ ఫసలీ ఆగష్టు నెల రెండవ పక్షములో నిజాం రాష్ట్రమందు నగరములోను, వివిధ జిల్లాలలోను ధాన్యాదులధర తెల్పుచున్నవి. క్రింద ఇవ్వబడిన అంకెలు ఒక్కొక్క రూపాయికి ఎన్ని శేర్లు, చటాకులు ఉండెనో తెలుపుచున్నవి.

జిల్లాలు	మొదటిరకపు బియ్యము	మొదటిరకపు వడ్లు	రెండవరకపు వడ్లు	గోధుమలు	జొన్నలు	సజ్జలు	రాగులు	సుఖ్ఖ జొన్నలు	శెనగలు	కందులు
హైదరాబాదు నగరము	9_ 5	......	...	8_ 6	12_ 0	12_ 0	...	...	9_ 8	9_ 0
వరంగల్లు	[illegible]_ 6	19_ 1	20_11	7_ 8	15_11	16_ 8	...	18_ 0	9_ 8	9_ 2
కరీంనగరు	10_ 4	19_11	20_ 9	8_13	13_ 8	......	...	12_ 1	10_ 7	8_14
ఆదిలాబాదు	8_ 5	16_ 7	18_ 2	7_12	13_10	......		12_10	12_ 5	8_ 2
మెదకు	[illegible]_ 3	16_ 5	21_11	9_10	11_ 6	13_ 0	16_ 0	10_ 8	9_15	8_11
నిజామాబాదు	10_ 3	16_ 3	18_13	9_ 6	11_ 0	....	...	13_ 8	11_ 0	8_11
మహబూబునగరు	8_12	22_ 3	23_11	6_ 3	14_12	12_12	22_ 3	...	8_ 4	7_ [illegible]
నల్గొండ	10_ 1	22_ 0	24_ 5	6_14	17_ 5	17_ 7	....	18_ 8	11_ 5	9_ 8
ఔరంగాబాదు	7_ 7	......	...	10_ 4	15_ 6	12_12	4_ 0	17_ 0	11_10	9_ 3
బీదరు	[illegible]_18	......	18_ 0	8_15	13_13	12_ 8	...	...	11_ 1	8_ 7
నాందేడు	7_14	18_11	17_ 4	8_13	11_ 1	11_ 0	...	...	10_ 9	7_15
పర్భణి	7_12	.	16_12	9_ 8	13_ 6	10_ 3	...	...	11_ 4	9_ 4
గుల్బర్గా	7_ 5	20_ 0	18_ 5	7_14	12_ 0	12_ 3	16_ 0	...	8_ 9	8_
ఉస్మానాబాదు	7_11	..	...	9_ 2	13_ 5	12_13	...	...	12_14	8_13
రాయచూరు	6_12	12_ 8	14_ 9	7_ 8	12_ 5	11_12	...	...	7_ 2	7_ 4
బీడు	7_10	......	12_ 0	9_ 9	10_11	12_ 1	...	...	10_ 7	8_ 6

నిజాం సాగరు ప్రాంతమున చక్కెర ఫ్యాక్టరీ

(ను. ఘ. వ. ప్రభుత్వ ప్రకటనశాఖ)

నిజాంసాగరు ప్రాజెక్టు పూర్తికాగానే, సరిగా సమయమునకు ఇండియా ప్రభుత్వమువారు చక్కెర పరిశ్రమకు రక్షణము కొసంగుటచే, చెఱకు పైరును వ్యాపింపజేయు విషయమునుగూర్చియు, ప్రతి సంవత్సరము యీరాష్ట్రములో ఉపయోగమునకై యితర ప్రదేశములనుండి దిగుమతి చేయబడు చుండు ౨,౦౦,౦౦౦ టన్నుల తెల్లచక్కెరను యిక్కడనే పండింపబడిన చెఱకునుండి యిక్కడనే తయారుచేయు విషయమునుగూర్చియు ను. ఘ. వ. నిజాం ప్రభుత్వమువారు ఆలోచించవలసివచ్చెను. అందువల్ల ,,ఇంపీరియల్ కౌన్సిల్ ఆఫ్ అగ్రికల్చరల్ రీసర్చి"కి సంబంధించిన చక్కెర టెక్నాలజిష్టుగారు ఆర్. సి. శ్రీవాస్తవగారిని నిజాంసాగరు ప్రాంతములో చక్కెరఫ్యాక్టరీని స్థాపించువిషయమై ప్రభుత్వమువారికి సలహానిచ్చుటకు ఇండస్ట్రియల్ ఫండు (పారిశ్రామికఫండు) ట్రస్టీలు పిలిపించిరి. శ్రీ. [illegible] ఫిబ్రవరిలో హైదరాబాదుకువచ్చిరి వారు ట్రస్టీలతో ఆలోచించినతర్వాత నిజాంసాగరు ప్రాంతమున చక్కెర ఫ్యాక్టరీలను స్థాపించు విషయమునుగూర్చి మాత్రమేగాక, మొత్తముమీద యీ రాష్ట్రమున చెఱకుపైరును వృద్ధిచేయు విషయమును గూర్చికూడ శ్రీవాస్తవగారు ఆలోచించవలసినట్లు నిశ్చయించబడెను ఇట్లు చేయవలసిన విచారణ గొప్పదియగుటచేతను, ఇందునుగూర్చి వివరములను అనేక ప్రభుత్వశాఖలనుండి కనుగొనవలసిన అవసరముండుటచేతను శ్రీవాస్తవగారు ఈ సంస్థానమునకు మరియొకసారి రావలసియుండెను. అక్టోబరు ౧౯౩౪ ఫిబ్రవరిలోవచ్చిరి. వారు యింతవరకు కనుగొన్న విషయములను ఆధారముగ గైకొని విపులమైన నివేదిక నొకదానిని తయారుచేసి ప్రభుత్వమువారికి అర్పించినారు. అందులో ముఖ్యమైనవిషయము నిజాంసాగరు నీటిపారుదల ప్రాంతమందు చక్కెర కార్ఖానా పెట్టించుటకు అవకాశములు యెట్టివి అను దానినిగూర్చి మాత్రమేయైనను, యీరాష్ట్రములో చక్కెర పరిశ్రమను వృద్ధిచేయుటనుగూర్చి యెంతో లాభకరమైన వివరములుగలవు

శ్రీవాస్తవగారి నివేదిక వాణిజ్య పారిశ్రామిక శాఖవారిచే బులెటిన్ నెం. ౭ గా అచ్చొత్తించబడినది అందులో ౯౧ పేజీలున్నవి; ౭ అధ్యాయములుకలవు. అనివేదికనిప్పుడు ప్రజలకు వివరములన్నియు తెలియుటకై ప్రచురించుచున్నారు. అందలి ముఖ్యాంశములు కొన్ని యీక్రిందివిధముగ నున్నవి.

తెల్లచక్కెర విశేషముగా చెఱకునుండి తయారుచేయబడును. కొన్నిదేశములలో దానిని బీటురూటునుండి తయారుచేయుదురు. ౧౯౩౨-౧౯౩౩ సంవత్సరములో సుమారు ౧౧౮,౨౫౦౦౦ మెట్రికుటన్నుల తెల్లచక్కెర ప్రపంచములో అంతటను ఉత్పత్తియగునట్లు అంచనా వేయబడియుండెను; అన్నిరకముల చక్కెరలుకలిసి మొత్తము ౨౬,౩౭౧౦౦౦ టన్నులు ఉత్పత్తియగునట్లు అంచనా వేయబడెను. ఇకఅదే ౧౯౩౨-౧౯౩౩ సంవత్సరములో ప్రపంచములో మొత్తముమీద సుమారు ౨౬,౩౦,౨౦౦౦ మెట్రికుటన్నుల చక్కెర ఉపయోగింపబడినట్లు అంచనా వేయబడినది. ఇట్లు ఉపయోగింపబడిన చక్కెరకంటె ఉత్పత్తిచేయబడినచక్కెర ౨౯౦౦౦ మెట్రికుటన్నులు మాత్రమే యెక్కువగా నుండెను.

వ్యవసాయములకు తోడ్పడుటకై యిండియా ప్రభుత్వమువారు భారతీయచక్కెరపరిశ్రమకు ౧౯౩౧లో రక్షణము నొసంగిరి. దీనితో దిగుమతిక [illegible] రుసుము [illegible] చెఱకు [illegible] లాభములు [illegible], ఇండియాలోని చెఱకు పైరువ్యాప్తికన్న, ఎక్కువగా చక్కెరఫ్యాక్టరీల స్థాపనకున్న ప్రోత్సాహముకలిగినది.

[illegible] చెఱకుపైరునుగూర్చి పంటలయొక్క [illegible] ఉహించి [illegible] ౧౯౨౯-౧౯౩౦లో [illegible] ౧౯౩౧లో ౩౪౦౦౦ ఎకరములలో చెఱకు వేయబడెను. ౧౯౩౩-౧౯౩౪ లో ౪౬,౦౦౦ ఎకరములలో [illegible]. దానివలన ౭౨,౦౦౦ టన్నులబెల్లము తయారయ్యెను. ౧౯౩౦-౧౯౩౧లో [illegible] టన్నుల మాత్రము ఉత్పత్తిచేయబడెను.

౧౯౩౧ వ సంవత్సరమున ౧౯౩౦-౧౯౩౧ లో రాష్ట్రములో [illegible] సుమారు [illegible] పెరిగినచని లెక్కించబడిన [illegible] టన్నుల బెల్లము [illegible] లెక్కించబడిన [illegible] చక్కెర [illegible] ఆదేశములన్నిటి [illegible] రాష్ట్రమునకు [illegible] ౧౯౩౩ [illegible]

అబెల్లము యెగుమతిచేయబడెను ఈరాష్ట్రములోనివారొక్కొక్కరికి సంవత్సరమునకు ౭ పౌండ్లచక్కెరయును, ౧౯.౫ పౌండ్లబెల్లమును ఖర్చుఅగునని శ్రీవాస్తవగారు లెక్కవేసినారు. ఇదేవిధముగ సంస్థానాలేగాక యితరవిజన్లను వాటిని కలుపుకొని లెక్కవేసిచూడగా చక్కెరను సంవత్సరమునకు ౧౬ పౌండ్లును, బెల్లమును ౨౦.౪ పౌండ్లునువచ్చెను. ఇట్లు యీసంస్థానములో తలకొక్కంటికి ఉపయోగపడుచక్కెర ఇండియాలో యితరచోట్లలోనుండు దానిలో సగముకంటె [illegible]బడియున్నది; బెల్లము ౧౦౦కి ౭౫ మొదలుకొని ౩౦కి౦ంటె తగ్గియున్నది. చెఱకు పైరు వ్యాప్తియగుకొలదిన్ని బెల్లము చక్కెరల ఉత్పత్తి అధికమై వాటివెలతగ్గి రాష్ట్రమందు వాటినుపయోగించుకొనదగినంత చౌకయగుకొలదిన్ని ఈరాష్ట్రమందు వాటిఉపయోగము హెచ్చగలదు.

నిజాంసాగరు నీటికాలువల యేర్పాటుకై మొదటనాటిని వృద్ధిచేయువిషయమై అనుకొన్న ప్రకారము — దానిఉపయోగప్రారంభమైన నాల్గు సంవత్సరములలో ౨౭౫౦౦౦ ఎకరములకు నీటిసరఫరాయగును. ఇందులో చెఱకుపంటక్రిందనుండుభూమి సుమారు ౨౦౦౦౦ ఎకరములుండును. శీతోష్ణస్థితి, భూసారమున్ను బట్టిచూచినచో యీప్రకారము నిజాంసాగరుప్రాంతములో చెఱకుపంటక్రిందకు తేవలచబడినభూమికంతకు అదృష్టదాయకమైన పరిస్థితులు కలిగియుండినప్పటికిని ఎంతో అధికముగ తగ్గియున్నది. వ్యవసాయశాఖవారు ప్రవేశపెట్టిన క్రొత్తరకముల చెఱకులు ఎకరమునకు ఎక్కువపంటనిచ్చును. అందువలన ప్రాంతీయముల చెఱకుకంటె యీక్రొత్తరకములవలన ఎక్కువచక్కెరవచ్చును. యీరకములను ఉపయోగించినచో ఆప్రాంతములో చక్కెర మరలకు మంచిదగునిచ్చును. ఈసంస్థానమందు చెఱకుపంటయొక్కయు చక్కెర ఉత్పత్తియొక్క వృద్ధికిగల అవకాశములనుగూర్చి చర్చించుచు శ్రీవాస్తవగారు దానిసరిపెంచుటకుగల అనుకూల పరిస్థితులను, [illegible]ను వివరముగ చెప్పి నిజాంసాగరు నీటికాలువలయేర్పాటు విజయవంతమగుటకును, వ్యవసాయకుల సంపదకును, చెఱకును పండించుటయొక్కయు క్రొత్తకాలువల సౌకర్యములవలని లాభములను ఉపయోగించుటకు మార్గము. అసలు నిజముగచూచిన అదియే అన్నిటికంటె శ్రేష్ఠమైనమార్గము, ఎంతయు వృద్ధి అవసరమా చర్చింపుచు శ్రీవాస్తవగారు ఒక ముఖ్యవిషయమును దృష్టికి తెచ్చుచున్నారు. చెఱకుసేద్యము సాధ్యమైనంత వృద్ధియగుటకు, అనగా నిజాంసాగరుస్కీముకు మొదట తలపెట్టినప్పుడు అనుకొనినదానికంటె పెంచుటకు — చక్కెరఫ్యాక్టరీని స్థాపించుట మాత్రము చాలదు. క్రొత్తపద్ధతులతో బెల్లము తయారుచేయుటయును చెఱకుపండించువారికి చిన్నచిన్నయంత్రములలో చక్కెరను తయారుచేయుటయును వృద్ధిచేయబడవలెను, కాబట్టి పూర్తిగా ౨౦,౦౦౦ ఎకరాలలోను చెఱకు పండించువిషయమునను, యిట్టి మార్గములను ఉపయోగించుట అవలంబించవలయునక్కడ [illegible] పద్ధతుల విషయమును శ్రీవాస్తవగారు [illegible] యీక్రిందిఅంశములపై ఆధారపడియున్నవి: —

౧. తెల్లచక్కెరను వ్యాపారమునకు కావలసినంతయెక్కువ పరిమాణములో తయారుచేయుటకునవీనతమములైన చక్కెరకార్ఖానాలను స్థాపించుట.

౨. తెల్లచక్కెరను తయారుచేయుటకై చెఱకుపండించువారే చిన్నయంత్రాలయములస్థాపించుట. ఆయంత్రాలయములను సాధ్యమైనచోట్లనెల్ల సహకారయాత్రము ప్రస్థాపించుటమంచిది.

౩. చక్కెరపండించువారి బెల్లముతయారుచేయుపనిని ఒకపద్ధతిప్రకారము గృహపరిశ్రమగా నేర్పరచుట.

౪ పైచెప్పిన మూడుశాఖలగల యీపద్ధతిప్రకారము తోడ్పడుటకై ప్రభుత్వపక్షమున అధికారులనేర్పరచుట

శ్రీవాస్తవగారు తమనివేదికలో పైయంశములలోనొక్కొక్కదాని విషయమై స్పష్టముగ సూచనలు చేసియున్నారు.

మొదటియంశము విషయములో వారు చెప్పుకొన్నారు గదా, — ఈరాష్ట్రముయొక్క ప్రస్తుతావసరములకు చాలినంత చక్కెరను తయారుచేయుటకు ఒక్కొక్కరోజుకు ౪౦౦ మొదలుకొని ౫౦౦ టన్నులవరకు చెఱకును నలగగొట్టగలయంత్రములు కలవి. ఇప్పుడు కటువలెయంత్రమునొకదానిని బోధన్ తాలూకాలోని మార్కెట్ లో స్థాపించవచ్చును.

చెఱకుసేద్యము వృద్ధియగుకొలది యింకను యెక్కువ ఫ్యాక్టరీలను స్థాపించవచ్చును. ఆఫ్యాక్టరీకి కావలసిన చెఱకులో ఒకభాగమునైనను పండించుకొనుటకు ఫ్యాక్టరీకి సొంతభూమి యుండవలెను. మిగతావసరమునకుగాను ఫ్యాక్టరీ చుట్టుపక్కలను చెఱకుపండించువారిలో ఒడంబడికనేర్పరచుకొనవలెను. వాటికొలమందే ధరయనిర్ణయించుకొనవలెను, [illegible] ఫ్యాక్టరీ [illegible] భూమి కంబళ్లమయినపనిని [illegible] స్థాపించవచ్చును. [illegible] ౨౦౦౦౦౦౦ [illegible] కు అధికారముండును మొదటనే మొదట మున్సిపాలిటీవంటిదానికి పూర్తి మేనేజరీ చేయవచ్చును. ఇట్లు జారీచేయబడినదానిలో మూడవవంతు ఇండస్ట్రియల్ ట్రస్టుఫండువారే కట్టవలెను ఇట్లు మూడవవంతు మూలధనము నిచ్చినందున కంపెనీయొక్క వ్యవహారములలో ప్రభుత్వముయొక్క మాట యెక్కువ చెల్లవలెను. కంపెనీయొక్క నిర్వహణమంతటిని తగినంతమంది ప్రభుత్వనియమితులుగల ఒక డైరెక్టర్ల బోర్డుకు అప్పగించవలెను. కంపెనీ వ్యవహారములు చక్కగ నిర్వహింపబడవలెను. బోర్డులో ఒకరిద్దరు డైరెక్టర్లకు మేనేజింగు ఏజంట్ల అధికారములుండవలెను యంత్రములును; భూమియు ఒకజనరల్ మేనేజరుయొక్క అధికారముక్రిందనుండవలెను. ఆయనకు సాంకేతికవిషయములయందు నిపుణులును, కొరవరుగుమాస్తాలును తోడ్పడుటకై యుండవలెను.

రెండవయంశము విషయములో శ్రీవాస్తవగారు వివరములనొసగి వివిధరకముల చిన్నపైజా యంత్రములను పేర్కొని వాటిలాభాలాభములను చర్చించినారు. వారువర్ణించిన యంత్రములలో రోజుకు౫౦టన్నుల చెఱకును నలగగొట్టు యంత్రము మొదలుకొని రోజుకు౧౫౦టన్నుల చెఱకునులగగొట్టు యంత్రములవరకు గలనానారకములువచ్చినవి.

మూడవయంశము విషయములో శ్రీవాస్తవగారు చక్కెరపరిశ్రమకు సంబంధించిన యీశాఖయొక్క ముఖ్యత్వము ప్రభుత్వమువారు పరిశ్రమయెడలసహాయమునిచ్చినను అదివేరుగా వ్యవసాయకులకు లాభకరముగునని విషయములో పొడగునని తెలుపుచున్నారు. శ్రేష్ఠమయిన చెఱకురకముల నుపయోగించియు, సేద్యపుపద్ధతులను తగ్గించుపద్ధతుల నవలంబించియు, చెఱకుపంటను వృద్ధిచేయువిషయమునయి వెంటనేయుక్కువ శ్రద్ధవహింపవలసియున్నదని శ్రీవాస్తవగారి యభిప్రాయము. [illegible] ఉప్పుచేయుకొనిపోన్యుండు యుకమానటకు తగినయిన పద్ధతిన్ని పాటించుటయట్లు ఆవిషయముకూడ ఆలోచించవలెను. చిన్నగృహపరిశ్రమగా చక్కెరఉత్పత్తిపరిశ్రమవలన లాభములేదు. యంత్రము నెలయారుచక్కెరతోడ పోటీలో ఆ సరివడజాలదు. బెల్లముతయారుచేయుటనిజము గామించిగృహపరిశ్రమయే. ఎల్లవిప్పటికిపండించబడు చెఱకులో ఎక్కువభాగము బెల్లముగనే చేయబడుచున్నది.

తర్వాత శ్రీవాస్తవగారు ౪ వ యంశమును చర్చించుచున్నారు. యీచక్కెర పరిశ్రమయొక్క పద్ధతులకు ప్రభుత్వమువారెట్లు సహాయము చేయుగలరో వారుచర్చించినారు. వారిఅభిప్రాయప్రకారము యీసహాయము సహకారబ్యాంకులద్వారా ద్రవ్యమునిచ్చియు, సంఘములను స్థాపించుటకు మార్గముచూపియు, వాటినిబంధనల నేర్పరచియు, యంత్రములను తెప్పించియు మొదట ఒకటిరెండుసార్లు మేమే యంత్రములను నడచియుంచియు చేయవచ్చును. ఇందుకు ప్రభుత్వమువారు చక్కెరకు సంబంధించిన విషయములలో నిపుణుడైనవారిని చక్కగా తరఫీదైనవారితోడి నియమించుట అవసరము.

యీవిషయమున ప్రభుత్వమువారి తాత్కాలికకార్యక్రమము త్వరలో ప్రకటింపబడును.

క్రొత్తరకపు చెఱకు

౧౫నవంబరువాడు ఈక్రిందిప్రకటన ప్రభుత్వవార్తాలయమునుండి వెలువడినది:

ఈరాష్ట్రములోపండింపబడు చెఱకు చాల సున్నితమైనది. దానినిరక్షించుటకు నీళ్ళు అవసరము. ఇట్టికొన్ని రకములకు కావలసినంత వానలు కురియనందువలన నిజామాబాదు జిల్లాలో గతసంవత్సరములో చెఱకుపంట చాలవరకుతగ్గిపోయెను. నిజాంసాగరు నీటికాలువలయేర్పాటు వలన చాలవరకు ఈలాభకరమైనపంటను పండించుటకు వీలు కలుగును. ఇందువల్ల నిజాంసాగరు నీటికాలువల యేర్పాటు మరింత చిక్కైనది. హైదరాబాదు వ్యవసాయశాఖవారు కోయంబత్తూరు చెఱకుపరిశోధనశాఖ పెట్టిన క్రొత్తరకము పొందించినారు. యీ క్రొత్తరకపు చెఱకునకు యితరలక్షణములన్నియుగలవు. [illegible] ముఖ్యలక్షణము [illegible] ఆధారము లేకుండనే యీరకపుచెఱకు [illegible] వ్యవసాయశాఖవారు దానిని మొదట [illegible] ప్రవేశపెట్టిరి. అనువెంటనే ఆ సేకమంది వ్యవసాయకులకు యిష్టము [illegible] వ్యాపించినది. ఇప్పుడు యీరకపుచెఱకుపంటక్రింద ఒక్క నిజామాబాదు జిల్లాలో సుమారు [illegible] ఎకరములు ఉన్నవి. వ్యవసాయకులు దానిని [illegible] ఉపయోగించుచున్నారు. హైదరాబాదులోని నిజాంసాగరు [illegible] ప్రమాణము [illegible] కావలసినంత చెఱకు ఉత్పత్తియగును. [illegible] దూరమునుండి [illegible] రాష్ట్రములో చెఱకునకు భేదము [illegible] [illegible]

వర్తకులకు లాభము

గోలకొండ పత్రికయందు ప్రకటనవేయించి మీవ్యవహారమునకు లాభముపొందుడు.

ఈపత్రిక నిజాంరాష్ట్రమునందంతటను బ్రిటిషిండియాయందును విరివిగాప్రచారముచేయుచున్నది.

ప్రకటనరేట్ల వివరములకు: „మేనేజరు గోలకొండపత్రిక” హైదరాబాదు, అను వ్రాయుడు.

REG. No. N. 45   Reg. No. M. 2185

STAMP

Printed and published by G. Ramakrishna Reddy at the Golkonda Power Press, Hyderabad Editor K Balakrishna Reddy